క్లుప్తంగా

నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో 50 పడకల ఆస్పత్రి, ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయడంతోపాటు మునుగోడును మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని మునుగోడు హక్కుల పోరాట సమితి అడహక్ కమిటీ కన్వీనర్ పాలకూరి నర్సింహ గౌడ్ కోరారు. మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా పోరాడితేనే మండలం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శేఖర్‌గౌడ్



కనగల్ : మండల పరిధిలోని దోరెపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరగోని శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా పాలిశెట్టి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా చిన్నపాక జలంధర్, యూత్ అధ్యక్షులుగా మన్నెం మల్లేష్, దాసరి విజయ్, గౌరవ సలహాదారులుగా కదారి శంకర్, ఎమిరెడ్డి వెంకట్‌రెడ్డి, మన్నెం శ్రీనివాస్, బైరగోని కృష్ణగౌడ్‌లను ఎన్నుకున్నారు.

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ : పట్టణంలోని మూసీ రోడ్డులో నివాసం ఉంటున్న కానుకుర్తి కవిత ఆరు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో నల్లగొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం కవితకు రూ.20,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, రాసమల్ల శ్రీను, శ్రీకాంత్, విజయ్, విఠల్, సైదులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని కాసనగోడు గ్రామానికి చెందిన బొజ్జ బుచ్చయ్య, శ్రీపతి వెంకన్న అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని కాశీవారిగూడెంకు చెందిన షేక్ మౌలానా పక్షవాతంతో బాధపడుతుండడంతో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి ఆదివారం రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హుస్సేన్ బీ రంజాన్, అబ్దుల్ రహీం, ఎస్‌కె. కరీం, షేక్ కలీం, కమల్, బషీర్, లతీఫ్, ఖాసీం, నజీర అలీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గిరిబాబు



కోడి గిరిబాబు

చండూరు : స్థానిక మార్కెండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు రాపోలు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. చండూరు పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కోడి గిరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా పున్న భిక్షమయ్య, ఉపాధ్యక్షులుగా రాపోలు లక్ష్మయ్య, కేశవులు, ప్రధాన కార్యదర్శిగా రాపోలు సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు పులిపాటి గోపయ్య, కోశాధికారిగా రాజలింగం, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

18న బీసీ విద్యార్థి యువ గర్జన

మునుగోడు : బీసీల హక్కుల సాధన కోసం ఈ నెల 18న చండూరులో బీసీ విద్యార్థి యువ గర్జన సభ నిర్వహించనున్నట్లు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన మునుగోడులో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మంటిపల్లి లక్ష్మణ్, వేణుకుమార్, నరేష్, శ్రీశైలం, నవీన్, మల్లేష్ పాల్గొన్నారు.

29న పద్మశాలి సంఘం సమావేశం

చండూరు : ఈ నెల 29వ తేదీన చండూరు పట్టణ పద్మశాలి సంఘం సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, పులిపాటి ప్రసన్న, జూలూరు ఆంజనేయులు, గుంటి వెంకటేశం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్కేండేయ స్వామి ఆలయంలో ఆదివారం కొంతమంది అనధికారికంగా నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారని, ఆ కమిటీ చెల్లదన్నారు.

ఎరుకల బంధు వ్యక్తిగతంగా ఇవ్వాలి

శాలిగౌరారం : ఎరుకల బంధును సొసైటీగా కాకుండా దళిత బంధు మాదిరిగా వ్యక్తిగతంగా ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు మేడ గోవర్దన్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎరుకల సాధికారత పథకం యూనిట్ అమలుపై ప్రభుత్వం పునరాలోచన చేసి ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు మంజూరు చేయాలని కోరారు.

పల్లెల్లో పేరుకే దవాఖానాలు !

- సిబ్బంది అంతా కనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే
- సక్రమంగా అందని వైద్య సేవలు
- పట్టణాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్న పేదలు



చర్లగౌరారం పల్లె దవాఖానా



తేలకంటిగూడెం పల్లె దవాఖానా

కనగల్ : మారుమూల పల్లెల్లో నిరుపేదలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు నామమాత్రంగా మారాయి. వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతోపాటు వైద్యశాలలకు సిబ్బంది సకాలంలో రాకపోవడంతో నిరుపేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పల్లెవాసులకు జ్వరంతోపాటు ఇతర రోగాలు వస్తే గ్రామాల్లో సరైన వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో నల్లగొండ పట్టణానికి వెళ్లాల్సి వస్తోంది. ఇదే అదనుగా కార్పొరేట్ ఆస్పత్రి వారు నిరుపేదల నుంచి అందినకాడికి దండుకుంటున్నారు. పల్లె దవాఖానాలు ఎప్పుడు తెరుస్తారో తమకే తెలియడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

ఎనిమిది పీహెచ్‌సీ సబ్ సెంటర్లు

కనగల్ మండల వ్యాప్తంగా 31 గ్రామాలు ఉండగా రేగట్టె, పానుగోడు, కనగల్, చిన్నమాదారం, తేలకంటిగూడెం, పర్వతగిరి, చర్లగౌరారం, జి యడవల్లిలో ఎనిమిది పీహెచ్‌సీ సబ్‌సెంటర్లు ఉన్నాయి. వీటిలో ఎంఎల్‌హెచ్‌పీలు(మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడ్) నలుగురు, ఆయుష్ డాక్టర్లు ముగ్గురు, ఒక పీహెచ్‌సీ డాక్టర్ ఉన్నారు. చర్లగౌరారం, పర్వతగిరి, చిన్నమాదారం గ్రామాల్లోని పల్లె దవాఖానాల్లో ముగ్గురు ఆయుష్ డాక్టర్లు, తేలకంటిగూడెం, రేగట్టె, పానుగోడు, జి యడవల్లిలో నలుగురు ఎమ్‌ఎల్‌హెచ్‌పీ(మధ్యస్థాయి ఆరోగ్య కార్యకర్తలు) పనిచేస్తున్నారు. సబ్‌సెంటర్లు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయాలి.

సిబ్బంది అంతా కనగల్‌లోనే..

వైద్య సిబ్బంది వారికి కేటాయించిన పల్లె దవాఖానాలో ఉండి రోగులకు వైద్యం అందించాల్సి ఉంది. అయితే సిబ్బంది కొరత ఉందనే కారణంతో వారంతా నెలలో సగం రోజులు కనగల్ పీహెచ్‌సీలోనే పనిచేస్తున్నారు. ఇదే విషయమై పలువురు ప్రజాప్రతినిధులు పీహెచ్‌సీ డాక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. కనగల్ పీహెచ్‌సీలో సిబ్బంది కొరత కారణంగానే వారు కనగల్ పీహెచ్‌సీలోనే పని చేయాల్సి వస్తోందని తెలిపినట్లు చెబుతున్నారు. కనగల్ మండలంలోని చర్లగౌరారం, చిన్నమాదారం, పర్వతగిరి సబ్ సెంటర్లలో స్టాఫ్ ఎక్కువగా ఉందని, సిబ్బంది కొరత ఉన్నచోట సబ్ సెంటర్లలో వీరిని సర్దుబాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. పల్లె దవాఖానా నిర్వహణపై సాక్షి ఇటీవల మండల పరిధిలోని కొన్ని సబ్ సెంటర్లను పరిశీలించగా ఎక్కడ కూడా ఉదయం 11 గంటలు దాటినా తెరుచుకోకపోవడం గమనార్హం.

సిబ్బంది కొరత ఉంది

కనగల్ పీహెచ్‌సీలో సిబ్బంది కొరతతోనే ఎమ్‌ఎల్‌హెచ్‌పీ, ఆయుష్ డాక్టర్లను ఇక్కడ పనిచేయించాల్సి వస్తోంది. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలోనే ల్యాబ్ పరికరాలు ఉండడంతో రోగులు ఇక్కడికే ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. మిగతా సబ్‌సెంటర్లలో ల్యాబ్ పరికరాలు లేకపోవడంతో రోగులు కూడా తక్కువగా వస్తున్నారు.

– వరుధిని కనగల్ పీహెచ్‌సీ డాక్టర్

సకాలంలో వైద్యం అందడం లేదు



ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లె దవాఖానాల్లో సరైన సిబ్బంది లేకపోవడంతో గ్రామాల్లో ఉన్న వారికి సకాలంలో వైద్యం అందడం లేదు. అవి ఎప్పుడు తెరుచుకుంటాయో ప్రజలకు తెలియడం లేదు. పల్లె దవాఖానాకు కేటాయించిన సిబ్బందిని అక్కడే పనిచేయిస్తే పల్లెలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందే అవకాశం ఉంది.

–బొగరి రాంబాబు తేలకంటిగూడెం సర్పంచ్

సిబ్బంది స్థానికంగా ఉండాలి



పల్లె దవాఖానాలు ప్రతిరోజు తెరవాలి. సిబ్బంది కూడా స్థానికంగా ఉండి నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి. కానీ పల్లె దవాఖానాలు ఎప్పుడూ సక్రమంగా తెరుచుకోవడం లేదు. దీంతో నిరుపేద ప్రజలు రోగం వస్తే చికిత్స కోసం పట్టణాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారు.

– కొర్వి శ్రీనివాస్ జి.యడవల్లి

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టూటౌన్ : నాగం ఫౌండేషన్ సహకారంతో ఆదివారం నల్లగొండ పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నాగం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

11న జిల్లా సదస్సు

నకిరేకల్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నల్లగొండ పట్టణంలో ఈ నెల 11న టీఎస్‌జీఓ భవనంలో జరగనున్న పీడీఎస్‌యూ(విజృంభణ) జిల్లా సదస్సు విజయవంతం చేయాలని రూపొందించిన ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లో ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెబోయిన జాని విడుదల చేశారు. బొమ్మకంటి కొమరయ్య, బెల్లి నాగరాజు, టేకుల అశోక్, కన్నెబోయిన నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల వంటావార్పు

కట్టంగూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు వంటావార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ పాల్గొని మాట్లాడుతూ ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు చెవుగోని ధనలక్ష్మి, రేణుక, పార్వతమ్మ, సుజాత, శ్రీదేవి, భారతి, అనిత, శోభ, సంధ్య ఉన్నారు.

నేడు గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

మునుగోడు : గృహలక్ష్మి మంజూరు పత్రాలను సోమవారం లబ్ధిదారులకు అందజేయనున్నట్లు ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ అందజేస్తారని, మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : మండల కేంద్రంలోని విజయగార్డెన్‌లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా సోమవారం గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. అదేవిధంగా పార్టీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస నాయకులు హాజరు కావాలని కోరారు.

వేముల వీరేశంకు సన్మానం

మునుగోడు : ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, కిష్టాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల పరమేష్, నీరుడు శేఖర్, సురిగి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శాలువా కప్పి సన్మానిస్తున్న నాయకులు

అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని నల్లగొండ ఎమ్మె ల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నల్లగొండ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. మెడికల్ కాలేజీ, ఐటీ హబ్, నర్సింగ్ కాలేజీ, బత్తాయి మార్కెట్, ఎన్జీ కాలేజీ భవన నిర్మాణం, రహదారుల విస్తరణ, పట్టణ సుందరీకరణ, రెండు ఫ్లై ఓవర్ బ్రిడ్జీల నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, సింగం లక్ష్మి పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

కనగల్ : రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌కే అధికారం వస్తుందని, మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రేగట్టె గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన పీహెచ్‌సీ సబ్ సెంటర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లాయిపేట చెరువు వద్ద రూ.80 లక్షల వ్యయంతో ఫీడర్ చానల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, స్థానిక సర్పంచ్ కదారి కృష్ణయ్య, ఎంపీటీసీ పాలకూరి పుష్పలతవెంకటేశం, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, దాసిరెడ్డి రవీందర్‌రెడ్డి, బుషిగంపల యాదయ్య, సురేష్, శంకరయ్య, ముత్తయ్య, రాంరెడ్డి, శేఖర్‌రెడ్డి, యేసు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించాలి



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంఈఓ నర్సింహ

చిట్యాల : విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని ఉపాధ్యాయులు పెంపొందించాలని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిట్యాల ఎంఈఓ కె.నర్సింహ అన్నారు. చిట్యాలలో ఆదివారం ట్రస్మా(తెలంగాణ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేటు ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను ఉపాధ్యాయులు భవిష్యత్ సమాజ నిర్మాతలుగా మార్చాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డితో కలిసి సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. చిట్యాల మండల ట్రస్మా అధ్యక్షుడు ఎండీ.జవీరొద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కామల రామ్మోహన్, డివిజన్ అధ్యక్షుడు అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, ఎండీ ఫయాసిద్దిన్, పోలోజు నాగేందర్, సుందర్ రాజ్, అలెగ్జాండర్‌రెడ్డి, శంకర్, శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, విశ్వనాథ్, ఆనంద్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తా

కనగల్ : నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరాబర్ బరిలో నిలుస్తానని బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. ఆదివారం కనగల్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కనగల్ మండలానికి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ముందుగా కనగల్ బ్రిడ్జి వద్ద కార్యకర్తలు బైక్‌లపై వచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిల్లి రామరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలవారు ప్రలోభాలకు గురిచేసే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటికి తలొగ్గొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యేరేడ్ల సరస్వతి సుధాకర్‌రెడ్డి, నాయకులు గోన శంకర్‌రావు, సీత నాగరాజు, గుండెబోయిన లక్ష్మీనారాయణ, పల్లెబోయిన సైదులు, ఏటేళ్లి సైదులు తదితరులున్నారు.



మాట్లాడుతున్న పిల్లి రామరాజు

నిధులు కేటాయించాలి

చిట్యాల : మాల బ్యాగరుల, కాటికాపరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఆదుకోవాలని చిట్యాల మండల మాల బ్యాగరుల, కాటికాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాసరి స్వామి డిమాండ్ చేశారు. చిట్యాలలో ఆదివారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాల బ్యాగరులకు, కాటికాపారులకు పది లక్షల రూపాయల ఉపాధి బంధు పథకం అమలు చేయాలని, డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలని, యాభై ఐదు ఏళ్లు నిండినవారికి ఆసరా పింఛన్ అందజేయాలని కోరారు. అనంతరం వారు హైదరాబాద్‌లో జరిగిన మాల బ్యాగరులకు, కాటికాపరుల ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో దాసరి శంకరయ్య, తుంగ మారయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

చిట్యాల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చిట్యాలలో ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చేవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ ప్రధానకార్యదర్శి రుద్రవరం నర్సింహ, పాల లక్ష్మయ్య, జడల నర్సింహ, బాకి అండాలు, జిట్ట మణెమ్మ, జిట్ట వెంకన్న, బొడ్డు యాదయ్య, పోలె సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

చిట్యాల : బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు, భక్తులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం చిట్యాల మండలం వెలిమినేడులోని శ్రీ ఆంజనేయస్వామి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన పాలకవర్గ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన పర్యవేక్షణ చేయాలన్నారు. ఆలయ నూతన చైర్మన్‌గా బొంతల రామకృష్ణారెడ్డి, డైరెక్టర్లుగా ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను, బుట్టి వెంకటేష్, కూరాకుల పుష్ప, ఎగే లింగస్వామి, అనుమోజు వెంకటేశ్వర్లు, గోలి శంకరయ్య, మేడి శేఖర్, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, మహంకాళి నర్సింహ, నాతి వెంకటేష్, బైకాని ముత్తయ్య, వరికుప్పల రవిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షం, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ జనగాం నర్సింహగౌడ్, రాచకొండ కృష్ణయ్య పాల్గొన్నారు.



కట్టంగూర్ :పార్టీలోకి ఆహ్వానిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

బీఆర్ఎస్‌లో చేరిక

కట్టంగూర్ : మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం నార్కట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సైదులు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, పొడిచేటి సైదులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుందారపు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ ఊట్కూరి రామలింగయ్య, దార చిన్నరాములు, గండమల్ల రవి, కాశమల్ల కాశయ్య, ఇంద్రకంటి సైదులు, కొంపెల్లి నరేష్ ఉన్నారు.

ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



చండూరు : గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

మునుగోడు : నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి పక్కా రోడ్లు, మౌలిక సౌకర్యాలు కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని సోలిపురం గ్రామ వాగుపై రూ.4కోట్ల 40 లక్షలతో వంతెన నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంతెన పనులు పూర్తయిన వెంటనే గ్రామానికి పక్కా బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకరకంటి పద్మయాదయ్య, ఐబీ డీఈ ప్రేమ్‌కుమార్, ఎంపీటీసీ వనం నిర్మలయాదయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

చండూరు : గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చండూరు మండలం ఇడికూడ నుంచి మల్లేపల్లి వరకు డబుల్ రోడ్డు, గొల్లగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తిగా సబ్సిడీ ఇస్తోందన్నారు. 2014 సంవత్సరానికి ముందు మునుగోడు నియోజకవర్గం.. నేడు నియోజకవర్గ అభివృద్ధి చూడాలన్నారు. మరోసారి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, గొల్లగూడెం ఉప సర్పంచ్ బోయిని రాఘవరాజు, బొడ్డు మురళి, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కస్తాల వెంకన్న, గౌరిగె సత్తయ్య, గుర్రం వెంకట్‌రెడ్డి, మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్‌రావు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

నల్లగొండ టూటౌన్ : జిల్లా కేంద్రమైన నల్లగొండ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, బీజేపీకి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పానగల్‌లోని పచ్చల సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకుపోతామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులో ఊబిలోకి నెట్టారని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మోదీ సహకారం అవసరమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలని కోరారు. అనంతరం పానగల్‌లోని ఒకటి, రెండో వార్డుల్లో గడపగడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెళ్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, ఏరుకొండ హరి, మైనం మల్లయ్య, దాసోజు యాదగిరాచారి, నేవర్సు నీరజ తదితరులు పాల్గొన్నారు.



పానగల్‌లో గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

హిందువుల సంఘటితం కోసమే విశ్వహిందూ పరిషత్

రామగిరి(నల్లగొండ) : హిందువులను సంఘటితం చేయడం కోసమే విశ్వహిందూ పరిషత్ ఏర్పడిందని గో క్షేత్ర ప్రముఖ్ యాదగిరి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్ ఆలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. విశ్వహిందూ పరిషత్ ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శౌర్య జాగరణ యాత్ర నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశంలో కన్నెబోయిన వెంకట్, జూకూరి సంపత్‌వర్మ, గోవర్ధన్, గార్లపాటి ఉమాశంకర్, గంజి సుధాకర్, గడ్డం శంకర్, చందు, శ్రీకాంత్, రాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని బలోపేతం చేయాలి

మునుగోడు : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బీఎస్పీని బలోపేతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గుండు నాగేంద్రబాబు కోరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి జనార్దన్, కోశాధికారి పరమేష్, నర్సింహ, పందుల హరీశ్, బొల్గూరి శివాజీ, గోలి ప్రవీణ్, వినీత్, పందుల వెంకన్న, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

రామగిరి(నల్లగొండ) : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికుల తిప్పర్తిలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని 11 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.

నేడు నాంపల్లి బంద్

నాంపల్లి : నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ సోమవారం బంద్ నిర్వహించనున్నట్లు అఖిలపక్ష నేతలు తెలిపారు. దుకాణాల యజమానులు, విద్యా సంస్థలు, విద్యార్థులు, మండలంలోని ప్రజలు బంద్‌కు సహకరించాలని కోరారు.

కరపత్రాల పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న గాజుల సుకన్య

కేతేపల్లి : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పథకాల ప్రచార కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆదివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పన్నాల రంగమ్మ, కేతేపల్లి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నకిరెకంటి మంగమ్మ, జిల్లా కార్యదర్శి సుజాత, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాడుతాం

నాంపల్లి : పాత తాలుకా కేంద్రమైన నాంపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేవరకు పోరాడుతామని సీనియర్ న్యాయవాది ఎన్. రవీందర్ అన్నారు. నాంపల్లిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 22 రోజులుగా చేపడుతున్న నిరసనల్లో భాగంగా ఆదివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు ఆయన మద్దతు పలికి మాట్లాడారు. నాంపల్లి మండల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గాలెంక గురుపాదం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదెపాక వేలాద్రి, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న నాయకులు